## ఎస్‌బిఐ లైఫ్ - స్మార్ట్ ఇన్‌కమ్ ప్రొటెక్ట్ ఎందుకు?

జీవితంలోని పలు దశలలో మీ కలలు మరియు బాధ్యతలు మారుతుంటాయి. ఎస్‌బిఐ లైఫ్ – స్మార్ట్ ఇన్‌కమ్ ప్రొటెక్ట్‌తో, మీరు క్రమబద్ధమైన ఆదాయం ఆనందాన్ని పొందవచ్చు. ఇది మీరు పెద్ద మరియు చిన్న మైలు రాళ్లను అధిగమించేందుకు తోడ్పడుతుంది. ఇంకా మరోవైపు మీ కుటుంబ ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుతుంది. ఎస్‌బిఐ లైఫ్ – స్మార్ట్ ఇన్‌కమ్ ప్రొటెక్ట్ ఒక వ్యక్తిగత, నాన్–లింక్డ్, పార్టిసిపేటింగ్, లైఫ్ ఇన్సూరెన్స్ సేవింగ్స్ ప్రొడక్ట్.

- **ఐశ్వర్యాభివృద్ధితో భీమా :** మీ ఆర్థిక లక్ష్యాలను పూర్తి చేసుకునేందుకు ఎలాంటి మార్కెట్–రిస్క్ లేకుండా లాభాలను పొందండి.
- **ద్రవీకరణ:** మేచ్యూరిటీ తరువాత, 15 సంవత్సరాల వ్యవధికి మూల బీమా రాశి/చెల్లింపు బీమా రాశిలో 11% హామీపూరిత* వార్షిక చెల్లింపులు, మేచ్యూరిటి నాటి నుంచి చెల్లించబడుతుంది.
- **భద్రత:** బీమా తీసుకున్నవారికి ఏదైనా దురదృష్టకరమైన సంఘటన జరిగితే, చిన్నారికి మరియు కుటుంబానికి, వారి అవసరాలను తీర్చుకునేందుకు ఆర్థిక సహకారాన్ని అందిస్తుంది.
- **పన్ను సేవింగ్స్$:** ఆదాయం పన్ను చట్టం, 1961 కింద ప్రస్తుత నియమాల ప్రకారం.

## కీలకమైన ప్రత్యేకతలు


- బీమా భద్రత మరియు క్రమబద్ధమైన ఆదాయాన్ని అందించే ప్లాన్.
- 7, 12 లేదా 15 సంవత్సరాల వ్యవధి కోసం మీరు పాలసీని ఎంచుకోవచ్చు.
- వెస్టెడ్ రివర్సినరీ బోనెసెస్ మరియు టర్మినల్ బోనస్, (ఏదైనా ఉంటే) పాలసీ వ్యవధి ముగింపులో, మేచ్యూరిటి నాడు, ఏకమొత్తంగా చెల్లించబడుతుంది.
- హామీపూరిత* వార్షిక చెల్లింపులు:
  - ➢ మూల బీమా రాశి/చెల్లించబడే బీమా రాశి యొక్క 11%
  - ➢ మేచ్యురిటి తర్వాత చెల్లింపు వ్యవధి 15 సంవత్సరాల వ్యవధి వరకు ఉంటుంది.
- ప్రత్యామ్నాయంగా, మీకు ఏకమొత్తంలో మేచ్యూరిటి లాభాలను పొందే ఎంపిక ఉంటుంది. దీనిలోని మేచ్యూరిటి లాభం మేచ్యూరిటి నాటి హామీపూరిత బీమా రాశి, ఇది మూల బీమా రాశి యొక్క 110%, ఇంకా గడువు ముగింపు పునఃపెంపొందించుకునే బోనసులు, ఇంకా ముగింపు బోనస్, ఏదైనా ఉంటే.
- మీ భద్రతకు విస్తృత శ్రేణి అదనపు రైడర్ లాభాలతో మెరుగులు దిద్దుకోండి:
  - ➢ ఎస్‌బిఐ లైఫ్ – ఎక్సిడెంటల్ డెథ్ బెనిఫిట్ రైడర్ (UIN: 111B015V03)
  - ➢ ఎస్‌బిఐ లైఫ్ – ఎక్సిడెంటల్ టోటల్ అండ్ పర్మనెంట్ డిసేబిలిటి బెనిఫిట్ రైడర్ (UIN: 111B016V03)
  - ➢ ఎస్‌బిఐ లైఫ్ – ప్రిఫెర్డ్ టర్మ్ రైడర్ (UIN: 111B014V02)

*మేచ్యురిటి నాటికి ఒకవేళ పాలసీ అమలులో ఉంటే లేదా చెల్లించబడితే. పేర్కొన్న శాతం వద్ద పాలసీ పైన రాబడి చెల్లించడం ఉండదు.
$పన్ను లాభాలు ఆదాయం పన్ను చట్టాల ప్రకారం ఉంటాయి మరియు వీటిలో సమయ సమయాలకు మార్పు ఉంటుంది. మరింత సమాచారం కోసం దయచేసి మీ పన్ను సలహాదారుడిని సంప్రదించండి.

## ఉదాహరణ

| ఉదాహరణ: | | |
|---|---|---|
| **జీవిత బీమా తీసుకున్నవారి వయసు :** 35 సంవత్సరాలు | **ప్రీమియం ఫ్రీక్వెన్సీ :** సంవత్సరానికి | **పాలసీ వ్యవధి:** 15 సంవత్సరాలు |
| **వార్షిక ప్రీమియం :** ₹ 74,370 ప్ర.సం.<br>(ప్రీమియంలో వర్తించే పన్నుల మినహాయింపుతో ) | **మూల బీమా రాశి :** ₹ 10,00,000 | |

**మేచ్యురిటి లాభం^^^ ( వెస్టెడ్ రివర్సినరీ బోనెసెస్ + టర్మినల్ బోనస్, ఏదైనా ఉంటే, ఏకమొత్తంలో వెల్లడించడం జరుగుతుంది)**
**@4% : ₹1,72,500 @8% : ₹6,90,000**




^^^మేచ్యురిటి లాభాల అంకెలు ఉదాహరణ కోసం మరియు ఆరోగ్యవంతమైన జీవిత కోసం. పైన పేర్కొన్న రాబడులు @4% మరియు @8% ప్ర.సం. వచ్చే విధంగా ఊహించిన ధరలు, వర్తించిన అన్ని ఛార్జీలను పరిగణనలోనికి తీసుకున్న తర్వాత ఉదాహరణ సూచికలు మాత్రమే అని దయచేసి గమనించండి. బోనస్ జమా వ్యవధిలో బోనస్ ధరలను స్థిరంగా ఊహించడం జరిగింది, కంపెనీ పెట్టుబడి అనుభవం పైన ఆధారపడి, వాస్తవానికి అసలైన బోనస్‌లో మార్పు ఉండవచ్చు. వీటికి హామీ ఉండదు మరియు ఇవి రాబడులకు ఎగువ లేదా దిగువ పరిమితులు కావు. రాబడులు అనేవి భవిష్యత్తు పెట్టుబడుల కార్యాచరణతో పాటు ఎన్నో అంశాల పైన ఆధారపడి ఉంటాయి. మరింత సమాచారం కోసం దయచేసి మీ పాలసీకి ప్రత్యేకమైన లాభాల ఉదాహరణను అడగండి.

## ఎస్‌బిఐ లైఫ్ - స్మార్ట్ ఇన్‌కమ్ ప్రొటెక్ సారాంశం

| ప్రవేశ వయసు^ | పాలసీ కాలపరిమితి (సంవత్సరాలు) | కనిష్టం | గరిష్టం |
|---|---|---|---|
| | 7 | 11 | 58 |
| | 12 | 8 | 53 |
| | 15 | 8 | 50 |
| మేచ్యురిటి నాటికి వయసు^ | కనిష్టం : 18 సంవత్సరాలు | గరిష్టం: 65 సంవత్సరాలు | |
| మూల బీమా రాశి | కనిష్టం : ₹1,00,000/- (x1,000/-) | గరిష్టం**: పరిమితి లేదు | |
| పాలసీ కాలపరిమితి | 7/12/15 సంవత్సరాలు | | |
| ప్రీమియం ఫ్రీక్వెన్సీ | సంవత్సరానికి/ఆరు-నెలలకు/మూడు నెలలకు/నెలనెలకు# | | |
| ప్రీమియం ఫ్రీక్వెన్సీ లోడింగ్ | ఆరు-నెలలకు : వార్షిక ప్రీమియంలో 51.00%<br>మూడు నెలలకు : వార్షిక ప్రీమియంలో 26.00%<br>నెలనెలకు : వార్షిక ప్రీమియంలో 8.9% | | |
| సొమ్ము చెల్లింపు వ్యవధి | 15 సంవత్సరాలు | | |
| సొమ్ము చెల్లింపు ఫ్రీక్వెన్సీ | సంవత్సరానికి | | |

***గరిష్ట బీమా రాశి బోర్డ్ ఆమోదిక అండర్‌రైటింగ్ పాలసీకి లోబడి ఉంటుంది. గరిష్ట ప్రీమియం అందించే బీమా రాశి ఆధారంగా ఉంటుంది.*

*^వయసుకు సంబంధించిన అన్ని సూచికలు చివరి పుట్టిన రోజు నాటివి.*

*#3 నెలల వరకు ప్రీమియం ముందుగానే చెల్లించాలి. పునఃరుద్ధరణ ప్రీమియం చెల్లింపులను ఎలక్ట్రానిక్ క్లియరింగ్ సిస్టమ్ (ఈసిఎస్), లేదా నిర్దిష్టమైన సూచనల ద్వారా (ప్రీమియం నేరుగా బ్యాంక్ అకౌంట్ యొక్క డైరెక్ట్ డెబిట్ ద్వారా లేదా క్రెడిట్ కార్డ్ ద్వారా) మాత్రమే చెల్లించాలి.*

*నెలసరి సేలరీ సేవింగ్ స్కీమ్ (ఎస్ఎస్ఎస్) కోసం, ముందుగా 2 నెలల వరకు ప్రీమియం చెల్లించాలి మరియు పునఃరుద్ధరణ ప్రీమియం జీతం కోతల ద్వారా మాత్రమే అనుమతించబడుతుంది.*

## తగ్గింపుల నిషేధం

**సమయ సమయాలకు సవరించబడిన బీమా చట్టం, 1938 సెక్షన్ 41 :**

అ) ఏ వ్యక్తీ, భారతదేశంలోని జీవితాలకు లేదా ఆస్తికి సంబంధించి ఏరకమైన ప్రమాదాలను గురించి ఒక బీమా తీసుకునేందుకు లేదా పునరుద్ధరించేందుకు లేదా కొనసాగించేందుకు ప్రేరేపణగా చెల్లించదగిన కమిషన్ మొత్తంలో లేదా భాగంలో ఏ తగ్గింపును గానీ లేదా పాలసీపై చూపించబడిన ప్రీమియం యొక్క ఏ తగ్గింపునుగానీ ఏ వ్యక్తికి ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ అనుమతించరాదు లేదా అనుమతించేందుకు ప్రతిపాదించరాదు, అలాగే పాలసీని తీసుకుంటున్న లేదా పునరుద్ధరించుకుంటున్న లేదా కొనసాగిస్తున్న ఏ వ్యక్తీ, బీమా చేసే వ్యక్తి ప్రచురించబడిన ప్రాస్పెక్టస్ లేదా పట్టికల ప్రకారం అనుమతించ బడే తగ్గింపు తప్ప, ఏ తగ్గింపును స్వీకరించరాదు.

ఆ) ఈ సెక్షన్ అనుసరించడంలో ఏదైనా వ్యక్తి తప్పు చేస్తే, అలాంటి వ్యక్తికి పది లక్షల రూపాయల వరకు జరిమాన విధించడం జరగవచ్చు.



ఎస్‌బిఐ లైఫ్ – స్మార్ట్ ఇన్‌కమ్ ప్రొటెక్ట్ ఒక వ్యక్తిగత, నాన్-లింక్డ్, పార్టిసిపేటింగ్, లైఫ్ ఇన్సూరెన్స్ సేవింగ్స్ ప్రొడక్ట్.

**దురుద్దేశమైన ఫోన్ కాల్స్ మరియు ఊహాజనితమైన/మోసపూరితమైన ఆఫర్స్‌తో జాగ్రత్తగా ఉండండి.**
ఇన్సూరెన్స్ పాలసీల అమ్మకం, బోనస్ ప్రకటించడం లేదా ప్రీమియం పెట్టుబడి వంటి ప్రక్రియలలో IRDAI ప్రమేయం కలుగచేసుకోదు. అటువంటి ఫోన్ కాల్స్ అందుకున్న ప్రజలు పోలీసులకు ఫిర్యాదు చేయవలసిందని మనవి.


ప్రమాదాంశాలు, నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాలకోసం దయచేసి విక్రయాన్ని ముగించేందుకు ముందు, సేల్స్ బ్రోచర్‌ని శ్రద్ధగా చదవండి. రైడర్స్, నియమాలు మరియు నిబంధనలకు సంబంధించిన మరిన్ని వివరాలకు దయచేసి రైడర్ బ్రోచర్‌ని చదవండి. పైన పేర్కొన్న వ్యాపార చిహ్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాది మరియు లైసెన్స్ కింద ఎస్‌బిఐ లైఫ్ ద్వారా వాడడం జరుగుతుంది. ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్. రిజిస్టర్డ్ మరియు కార్పొరేట్ ఆఫీస్ : నటరాజ్, ఎమ్. వి. రోడ్ అండ్ వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే జంక్షన్, అంధేరి (తూర్పు), ముంబయి-400 069. **IRDAI రిజిస్టర్డ్ నం. 111** | CIN: L99999MH2000PLC129113.



1B/ver2/07/22/SP/TEL